


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక





ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :81 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం 28 డిసెంబర్ 2025

# విలువలతో కూడిన విద్యతోనే సమాజంలో గుర్తింపు సాధ్యం

తనను చాలామంది ఐఏఎస్ అధికారి కావాలని సూచించారని, కానీ తాను ప్రజాసేవకే ప్రాధాన్యతనిచ్చి రాజకీయాల వైపు అడుగులు వేశానని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. యూనివర్సిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచానని, అనతికాలంలోనే మంత్రిగా, ఆ తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు నాలుగోసారి సీఎంగా సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. హైదరాబాద్ గండిపేటలోని ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా తన సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిపై ఆయన ప్రశంసలు కురిపించారు. తాను రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్న సమయంలో, అయిష్టంగానే హెరిటేజ్ బాధ్యతలు స్వీకరించిన భువనేశ్వరి, తన పట్టుదలతో ఆ సంస్థను అద్భుతంగా అభివృద్ధి చేశారని కొనియాడారు. "నేను ఇప్పటికీ కాగితం చూసి ప్రసంగిస్తుంటే, భువనేశ్వరి ట్యాబ్ చూసి మాట్లాడుతున్నారు. నేను టెక్నాలజీ గురించి చెబుతుంటాను, ఆమె టెక్నాలజీని ఆచరణలో పెట్టి వినియోగిస్తున్నారు. మామగారు ఎన్టీఆర్ మాదిరిగానే భువనేశ్వరికి పట్టుదల, మొండితనం ఉన్నాయి. ఏదైనా పని మొదలుపెడితే పూర్తిచేసే వరకు వదలరు" అని అన్నారు. భార్యగా, తల్లిగా, వ్యాపారవేత్తగా, ట్రస్టీగా బహుముఖ పాత్రలను సమర్థవంతంగా పోషిస్తున్నారని అభినందించారు. హెరిటేజ్ సంస్థను




అద్భుతంగా నడిపిస్తున్నందుకు లండన్‌లోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' సంస్థ భువనేశ్వరికి గోల్డెన్ పీకాక్ అవార్డుతో పాటు వ్యక్తిగత పురస్కారాన్ని కూడా అందించిందని గుర్తు చేశారు. అంతకుముందు, గండిపేట ప్రాంగణానికి విచ్చేసిన చంద్రబాబు దంపతులకు ఎన్టీఆర్ విద్యా సంస్థల విద్యార్థులు గౌరవ వందనం సమర్పించారు. ప్రాంగణంలో కలియతిరుగుతూ పాత స్మృతులను నెమరువేసుకున్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ప్రారంభించిన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, చదువు ఎంత ముఖ్యమో, విలువలు అంతకంటే ముఖ్యమని విద్యార్థులకు హితవు పలికారు. "లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి సారించాలి. విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చు, అప్పుడు సంపద దానంతట అదే వస్తుంది" అని అన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన కార్యకర్తల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నామని తెలిపారు.

# జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' నిరసనలు: రాహుల్ గాంధీ

**-ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని అభివర్ణించిన రాహుల్ గాంధీ**

**-ఉపాధి హామీ పేదల పని హక్కు అని ఉద్ఘాటన -కేంద్రం ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వ్యాఖ్య**

ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఉపాధి హామీ పథకం రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ కేవలం పథకం కాదని, పేదల పని హక్కు అని ఆయన పేర్కొన్నారు. సంబంధిత మంత్రులను సంప్రదించకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంతగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందని విమర్శించారు. నరేంద్ర మోదీ ఏది కోరుకుంటే దేశంలో అదే అమలవుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడటానికి ముందుకు రావాలని ప్రతిపక్ష నాయకులకు పిలుపునిచ్చారు.

ఉపాధి హామీ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పథకమని, దీనిని ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, ఇప్పుడు గ్రామీణ పేదలకు కూడా ఉపాధి లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఏళ్ళుగా పేదలకు ఆర్థిక భరోసాను ఇచ్చిన, అన్నం పెట్టిన ఈ పథకాన్ని రద్దు చేస్తే




ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్రం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు

# డ్రగ్స్ నిర్మూలనకు అకున్ సబర్వాల్ వంటి అధికారి అవసరం

**2017 కేసు నాటి ఆధారాలను సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని ఆరోపణ**



డ్రగ్స్ కేసుల నేపథ్యంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా? అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో డ్రగ్స్ కేసు విచారణ ఎంతవరకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఈ కేసుపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన డ్రగ్స్ కేసులపై స్పందించారు. 2017 నాటి కేసు దర్యాప్తులో సినిమా ప్రముఖులు, మరికొందరు ప్రముఖుల పేర్లు వినవచ్చాయని ఆయన గుర్తు చేశారు. నాడు వారిని విచారించినప్పుడు కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు కూడా వినవచ్చాయని అన్నారు. ఇందుకు సంబంధించి ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయితే వాస్తవాలు బహిర్గతం కాకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్... అకున్ సబర్వాల్‌ను హఠాత్తుగా బదిలీ చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఈ ఆధారాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాటిని కోర్టు ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. ఆధారాలను, వీడియో, ఆడియో స్టేట్‌మెంట్ రికార్డులను నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని, ఆయనను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజాలు వెలుగు చూస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూతన సంవత్సరం, పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. జీరో డ్రగ్స్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు.

సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది లంచాలకు మరిగి డ్రగ్స్ వ్యాపారులతో రాజీపడ్డారనే విశ్వసనీయ సమాచారం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. డ్రగ్స్‌ను నిర్మూలించాలనుకుంటే అకున్ సబర్వాల్ లాంటి సమర్థులైన అధికారులకు దర్యాప్తును అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో ఒకసారి చర్యలు తీసుకున్నంత మాత్రాన, తీసుకుంటామని చెప్పినంత మాత్రాన డ్రగ్స్ నిర్మూలన జరగదని అన్నారు. డ్రగ్స్ కేసులో పారదర్శక, వేగవంతమైన విచారణను డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు

# రప్పా రప్పా నరుకుతాం' అంటే.. రఫ్ఫాడిస్తాం:

రాజకీయ ముసుగులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్మాదపు చర్యలుకు దిగుతున్నారంటూ రాష్ట్ర హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పుట్టినరోజు వేడుకల పేరుతో సమాజంలో హానికరమైన సంప్రదాయాలను ప్రోత్సహించడం గర్హనీయమని ఆమె పేర్కొన్నారు. వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు వేళ కార్యకర్తలు జగన్ ఫ్లెక్సీ వద్ద మేకను బలివ్వడంపై ఆమె మండిపడ్డారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సాధారణంగా పుట్టినరోజు అంటే అన్నదానం చేయడం, రోగులకు పళ్ళు, రొట్టెలు పంచడం, రక్తదానం చేయడం లేదా గుడిలో పూజలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు చేస్తారు. కానీ వైసీపీ నాయకులు దీనికి భిన్నంగా రౌడీయిజానికి బలాన్ని ఇచ్చేలా ప్రవర్తిస్తున్నారు. కేక్ కట్ చేయడానికి చిన్న ప్లాస్టిక్ కత్తి వాడటం మన సంప్రదాయం. కానీ వైసీపీ శ్రేణులు కొడవళ్ళు, వేటకొడవళ్ళు, పెద్ద పెద్ద కత్తులతో కేక్ కట్ చేస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

"రప్పా రప్పామని నరుకుతాం.. 2029లో ఇదే రిపీట్ అవుతుంది" అంటూ నినాదాలు చేయడం వారి నేరపూరిత ఆలోచనలకు అద్దం పడుతోందని అన్నారు. వేడుకల పేరుతో ఇష్టానుసారంగా టపాసులు కాల్చుతుంటే, ఇబ్బంది కలిగి పక్కకు వెళ్లమని కోరిన ఒక గర్భిణీ స్త్రీని కడుపుపై కాలితో తన్నడం వారి ఉన్మాదానికి పరాకాష్ఠ అని దుయ్యబట్టారు.

కళ్యాణదుర్గం, ఉరవకొండ, సింగనమల, రాప్తాడు, కుప్పం వంటి 10కి పైగా నియోజకవర్గాల్లో ఒకే రోజు, ఒకే తరహాలో జంతు బలులు, రక్తాభిషేకాలు జరిగాయంటే.. ఇది జగన్ ఆదేశాల మేరకు జరిగిన వ్యవస్థీకృత నేరమేనని స్పష్టమవుతోందని ఆరోపించారు. మాజీ మంత్రులు పక్కనే ఉండి ప్రోత్సహిస్తుంటే, కార్యకర్తలు మేకల తలలు నరికి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు.

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా వైసీపీ నేతలు రోజురోజుకు మరింత దిగజారుతున్నారని విమర్శించారు. టీనేజ్ పిల్లలను రెచ్చగొట్టి, సైకోలు, ఉన్మాదుల్లా మార్చే ప్రయత్నం జరుగుతోందని, ఇది చాలా ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. కనీసం పిల్లల తల్లిదండ్రులైనా తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు.

వైసీపీ శ్రేణులు ఎలాంటి తప్పులు చేసినా ఆ పార్టీ నాయకుడు జగన్ నోరు తెరిచి వాటిని ఖండించడం లేదని అనిత తీవ్రంగా తప్పుబట్టారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లెలిపై కేసులు పెట్టిన వ్యక్తి మీ పిల్లలను రక్షిస్తాడా? అని ప్రశ్నించారు. తమ పార్టీ నేతల తప్పులను తప్పుగా చెప్పే నైతిక ధైర్యం జగన్‌కు లేదా? అని నిలదీశారు. రాష్ట్ర శాంతి భద్రతలకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. "ఇక్కడ అధికారంలో ఉన్నది చంద్రబాబు గారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. రోడ్ల మీద కత్తులు, కొడవళ్లు పట్టుకుని "రప్పా రప్పా నరుకుతాం" అని తిరిగే ఉన్మాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. ఫ్లెక్సీలపై రక్తాభిషేకాలు చేసిన ప్రతి ఒక్కరి జాతకం మా దగ్గర ఉంది. గతంలోలాగా ముసుగులేసి దాచడం కాదు.. ప్రతి నేరస్థుడిని రోడ్డు మీద నిలబెట్టి ప్రజలకు చూపిస్తాం. రౌడీయిజం చేస్తామంటే మా డిపార్ట్మెంట్ సిద్ధంగా ఉంది. ఇప్పటికే రౌడీ షీటర్లను రోడ్ల మీద నడిపిస్తున్నాం. పరిస్థితి విషమిస్తే, అరాచక శక్తులను రాష్ట్ర బహిష్కరణ చేయడానికి కూడా వెనుకాడం.




ముఖ్యమంత్రి గారి ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. మీ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని మేము 'స్కిల్ డెవలప్మెంట్' సెంటర్లు పెడుతుంటే, జగన్ వారి చేతికి కత్తులు ఇస్తున్నారు. రప్పా రప్పా అని గీత దాటితే కటకటాలు తప్పవు" అని హెచ్చరించారు

## పాదయాత్ర మిత్ర బృందాన్నిఅభినందించిన ఎమ్మెల్యే.

కావలి  ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 27మొక్కు తీర్చుకోవాలనే భక్తి భావంతో కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి పాదయాత్రగా వెళ్తున్న తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ ఉపాధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, పసుపులేటి బాబురావు, అలాగే వారి మిత్ర బృందాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భక్తి శ్రద్ధలతో చేపట్టిన ఈ పాదయాత్ర విజయవంతంగా, సురక్షితంగా కొనసాగాలని ఆకాంక్షించారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో వారి మొక్కు నెరవేరాలని, యాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా పూర్తవాలని కోరుకున్నారు.భక్తి, ఆధ్యాత్మిక భావాలు సమాజంలో సానుకూల శక్తిని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కావలిలో 'మెడికవర్' కార్పొరేట్ వైద్యసేవలు..

### -దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు..

### -నెలలో 15 రోజుల పాటు స్పెషలిస్ట్ వైద్యులు కావలికి రాక..

### -మెడికవరర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ జి.రంజిత్ రెడ్డి వెల్లడి..

కావలి  –( ఆర్సీ ఇంచార్జ్) డిసెంబర్ 27గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కావలిలో తమ సేవలను విస్తరించిందని నెలలో 15 రోజుల పాటు కావలిలో స్పెషలిస్ట్ వైద్యులు కావలికి వచ్చి వైద్యసేవలు అందించనున్నట్లు మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ జి రంజిత్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు డాక్టర్ కౌశిక్ రెడ్డి (పర్మనాలజిస్ట్ ) డాక్టర్ జయరాం (కార్డియాలజిస్ట్ )లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. నెల్లూరు వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండానే పట్టణ, గ్రామీణ ప్రాంత రోగులకు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. నిపుణులైన సూపర్ స్పెషాలిటీ వైద్యులచే ప్రతి నెలలో సోమవారం, గురువారం శనివారాలలో కావలిలోని ఉమాచంద్ హాస్పిటల్, రవికాంత్ హాస్పిటల్,భాను ప్రకాష్ హాస్పటల్,అల్తాన్ హాస్పటల్,చంద్రశేఖర్ క్లినిక్ లలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాలకు ప్రయాణించి వైద్యం చేయించుకోవడం రోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా, శారీరకంగా భారంగా మారుతుందని దీనిని దృష్టిలో ఉంచుకుని, నెల్లూరు మెడికవర్ ఆసుపత్రికి చెందిన అనుభవజ్ఞులైన వైద్యులను కావలికి  తీసుకువస్తున్నట్లు తెలిపారు .కావలితో పాటు కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు తదితర ప్రాంతాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. స్థానికంగా ప్రాథమిక మరియు మెరుగైన చికిత్సలు అందిస్తూనే, ఒకవేళ అత్యవసర పరిస్థితి ఏర్పడితే అన్ని వసతులతో కూడిన నెల్లూరు మెడికవర్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్కువ ఖర్చుతో కూడిన ఈ కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలు వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అటల్ బిహారి వాజ్ పేయి శత  జయంతి సందర్భంగా మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు  పంపిణీ

బుచ్చిరెడ్డిపాలెం  డిసెంబర్ 26. అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం అంబేత్కర్ భవనంలో ఉచితంగా ఉజ్వల మోజన గ్యాస్ స్టౌలు సిలిండర్లు పంపిణీ చేశారు   ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్ పేయి పునాది చేసిన అభివృద్ధి సంక్షేమం ఈ ఈరోజు భారత దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థికంగా  అభివృద్ధి చెందిన మూడో దేశంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందనీ అన్నారు ఫోక్రాన్‌లో అణు పరీక్ష లు జరిపించి భారతదేశ అణు శక్తి అని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు  కార్గిల్ యుద్ధం ద్వారా పాకిస్తాన్ని  మట్టి కరిపించి  దేశాన్ని  శత్రు దుర్భేమైనదిగా మార్చారని  కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వేమారెడ్డి  సురేంద్రనాథ్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చేవూరు వినయ్ నారాయణ బిజెపి రూరల్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి  కీలుపప్ప శ్రీనివాసులు భారత్ గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూటర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# కుప్పంలో విజయవంతంగా ముగిసిన హిందూ సమ్మేళనం



కుప్పం. అక్షర విజేత :–

కుప్పం పట్టణంలోని సోమేశ్వర స్వామి దేవాలయం నందు శనివారం నాడు ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో కుప్పం ఖండ కార్యవాహ అనంతశయనం, ఖండ ప్రచార ప్రముక్ మల్లేష్ ల ఆధ్వర్యంలో జరిగిన హిందూ సమ్మేళ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ ఎస్ ఎస్ సహప్రాంత ప్రచారకులు జనార్దన్ రాజు, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం మండలానికి చెందిన కృష్ణస్వామి, వేణుగోపాల్, సామాజిక కార్యకర్త శివశంకర్ లు విచ్చేశారు. కార్యక్రమాన్ని చిన్నారులు భగవద్గీతను ఆలపించి ప్రారంభించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ సహప్రాంత ప్రచారకులు మాట్లాడుతూ హిందూ సమ సమాజ స్థాపనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. హిందూ సాంప్రదాయ విలువలను వివరిస్తూ, పురాణాలలో హిందూ గొప్పతనాన్ని ప్రజలకు అర్థమయ్యేలా విశ్లేషించారు. నవీన సమాజంలో మార్పులు తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని పిలుపునిస్తూ, అందుకు ఆచరించవలసిన చర్యలను వివరించారు. ఇందులో భాగంగా సమాజంలో పంచపరివర్తనలలో మార్పు రావాలని ఆకాంక్షించారు. హిందూ కుటుంబ విలువలు, పర్యావరణ పరిరక్షణ, గో సంరక్షణ, హిందూ ఐక్యతపై నేటి యువతకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యంగా 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆర్ఎస్ఎస్ గురించి వివరిస్తూ విలువలతో జీవించే వ్యక్తుల నిర్మాణ సంస్థ ఆర్ఎస్ఎస్ అని కొనియాడారు. సమాజ సేవలోనే కాకుండా, దేశ భద్రతలో సైతం ఆర్ ఎస్ ఎస్ చేసిన సేవలను కొనియాడారు. హిందూ సమసమాజ స్థాపనకు నేటి యువత ముందుకు రావాలని పిలుపునిస్తూ, హిందూ ఐక్యతతోనే ఇది సాధ్యమని తెలిపారు. కావున గడప లోపలే కులం, గడప దాటితే హిందువులం అన్న నినాదాన్ని పల్లె పల్లెకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్, వి హెచ్ పి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు






## చిరుకూరి ప్రభాకర్ సేవలు అభినందనీయం.

### - డా. గోరంట్ల రవి రామ్ కిరణ్

కడియ

సమాజ సేవనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నిస్వార్థ సేవకుడు చిరుకూరి ప్రభాకర్ సేవలు అభినందనీయమని టిడిపి రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ ప్రశంసించారు.

మండల కేంద్రం కడియం గ్రామంలో చిరుకూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థుల  కోసం ఉచితంగా నిర్వహిస్తున్న ట్యూషన్ సెంటర్‌ను గురువారం డాక్టర్ గోరంట్ల సందర్శించారు. ఈ సందర్భంగా ట్యూషన్ సెంటర్‌లో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.బోధనా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అలానే విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు చదువులో వెనుక పడకుండా చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. యువతకు మార్గదర్శిగా నిలుస్తూ సమాజ సేవలో ముందంజలో ఉండటం యువతకు ఆదర్శప్రాయం అన్నారు.

అదేవిధంగా కడియం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడిగా ప్రభాకర్ చేస్తున్న సేవలను కూడా డాక్టర్ గోరంట్ల అభినందించారు. ప్రభ సేవా కార్యక్రమాలకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా తాను ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడియం మండలం టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని, తమ్మిశెట్టి ప్రసాద్, చిలుకూరు సుబ్బరాజు తదితరులు ఉన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

### -ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి,

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఈ క్రమంలో శనివారం కావలి పట్టణంలోని 40వ వార్డు శ్రీనివాస కళ్యాణ మండపంలో ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 40వ వార్డుతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మమేకమై వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా తమ సమస్యలను వెల్లడించాలని ఆయన కోరారు. సమస్యలను స్పష్టంగా తెలియజేస్తేనే పరిష్కారం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజలు తాగునీరు, పారిశుద్ధ్యం, కాలువలు, రోడ్లు, వీధి దీపాలు, గృహ సమస్యలు తదితర అంశాలపై వినతులు సమర్పించారు. స్వీకరించిన ప్రతి వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖాధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా వేగంగా స్పందించాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజల సమస్యలే తన ప్రాధాన్యమని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ప్రజల ఇంటికే పాలన తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన అన్నారు.ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే నేరుగా వినతులు స్వీకరించి తక్షణమే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని వారు అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,కుట్టుబోయిన బ్రహ్మానందం జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు. మంద కిరణ్ కుమార్

బీజేపీ ఒకటవ పట్టణ అధ్యక్షులు.40వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ హుస్సేన్, దర్గా ప్రెసిడెంట్  షేక్ అల్సర్,పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం  ,షేక్ అలహర్,జమ్మా శ్రీనివాసులు, మర్రిపోయిన సుధాకర్, పటాన్ కరిమునిషా,పటాన్ షకీలా, సయ్యద్ జుబేదా బేగం,సయ్యద్ ఆసిఫా, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..




## ప్రజలు సమస్యలు నేరుగా తెలియజేయాలి

### - ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





కావలి..

ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేస్తేనే వాటికి శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారానికే 'ఇంటింటికి ఎమ్మెల్యే %–% సమస్య మీది పరిష్కారం నాది' కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాన్ని కావలి పట్టణంలోని 40వ వార్డులో నిర్వహించిన ఎమ్మెల్యే,అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ప్రజలు అందించిన వినతులను అర్జీల రూపంలో స్వీకరించి, వాటికి సంబంధించిన సమస్యలను వెంటనే సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి వార్డు నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ముస్లిం పెద్దలతో కలిసి దర్గాలో నియోజకవర్గ ప్రజలు సంతోషంగా  ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని కోట్ల రూపాయలతో వర్కులు జరుగుతున్నాయని కావలి కనకపట్నం దిశగా అడుగులు వేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.40వ వార్డులో రూ.65 లక్షల అభివృద్ధి పనులకు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు,వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి చేపడతామని చెప్పారు.ప్రస్తుతం పరిష్కరించాల్సిన సమస్యలు ఇంకా ఉన్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, వాటన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందించడమే తన లక్ష్యమని తెలిపారు.అదేవిధంగా,సంక్రాంతి పండుగ తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇదే 'ఇంటింటికి ఎమ్మెల్యే' కార్యక్రమాన్ని చేపడతామని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను కూడా నేరుగా తెలుసుకొని తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని ఆయన అన్నారు.ప్రజలతో నేరుగా మమేకమై,సమస్యలను అక్కడికక్కడే గుర్తించి పరిష్కార దిశగా అడుగులు వేయడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,కుట్టుబోయిన బ్రహ్మానందం జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు. మంద కిరణ్ కుమార్ బీజేపీ ఒకటవ పట్టణ అధ్యక్షులు.40వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ హుస్సేన్, దర్గా ప్రెసిడెంట్  షేక్ అల్సర్,పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం ,షేక్ అలహర్,జమ్మా శ్రీనివాసులు, మర్రిపోయిన సుధాకర్,పటాన్ కరిమునిషా,పటాన్ షకీలా, సయ్యద్ జుబేదా బేగం,సయ్యద్ ఆసిఫా, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధిగా నియమితులైన తటవర్తి రమేష్, ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలియజేసిన ఆర్యవైశ్యులు..





కావలి,

నెల్లూరు జిల్లా,కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన తటవర్తి రమేష్  శనివారం కావలి పట్టణంలోని ఎమ్మెల్యే  నివాసంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని ధన్యవాదములు తెలిపి ఘనంగాసన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ,తటవర్తి రమేష్‌కు అప్పగించిన బాధ్యత ఎంతో కీలకమని,పార్టీ అధికార ప్రతినిధిగా ప్రజలతో నిరంతరం మమేకమై, పార్టీ ఆశయాలను స్పష్టంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు.సామాజిక వర్గాల అభివృద్ధికి,సాంస్కృతిక కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.తటవర్తి రమేష్ మాట్లాడుతూ,పార్టీ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ బాబు,కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్థంగా తీసుకెళ్లేందుకు అంకితభావంతో పని చేస్తానని తెలిపారు.నెల్లూరు పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# నేడు జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



పుల్కల్ (ప్రతి నిధి)
పుల్కల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేయునది ఏమనగా తేదీ 28-12-25 ఆదివారం ఉదయం 11:00 .గంటలకి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం శుభ సందర్భంగా 1885 డిసెంబర్ 8న స్థాపితమైన ఈ పార్టీ ఆసియా ఆఫ్రికాలో విస్తరించిన బ్రిటిష్ సామ్రాజ్యంలో ఉద్భవించిన మొట్ట మొదటి ఆధునిక జాతీయవాద పార్టీ 1920లో నుండి మహాత్మా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత స్వాతంత్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలిచి పోరాడింది భారతదేశానికి స్వాతంత్రం సమర్పరించడమే కాకుండా బ్రిటిష్ సామ్రాజ్యంలో వలసవాద వ్యతిరేక ఉద్యమాలకు ఊతమిచ్చింది ఇంత గొప్ప కాంగ్రెస్ పార్టీ కావునా మాన అధినేత సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం మన ప్రియతమ నాయకులు బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖల మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు పుల్కల్ మండల్ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రతిష్టాత్మకంగా పేదల కోసం తీసుకొచ్చిన పథకం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్పు కోసం నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది కావున ఉపాధి హామీ ఎన్ఆర్ఈజీఎస్ పేరు మార్పు కోసం నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా రేపు ధర్నా నిర్వహించడం జరుగుతుంది కావున పుల్కల్ మండలంలోని అన్ని గ్రామాల నూతన సర్పంచులు మాజీ సర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నగాలరు అలాగె పాత్రికేయ మిత్రులు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సోషల్ మీడియా వారియర్స్ ఈ కార్యక్రమాన్ని కి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి చేస్తున్నాను మల్లన్నగారి దుర్గారెడ్డి
పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ వర్డ్ మెంబర్లకు పదవి ప్రమాణ స్వీకారం చేయించిన పంచాయతీ కార్యదర్శి రేణుక

(ప్రతినిధి న్యాల్కల్)
న్యాల్ కల్ మండల పరిధిలోని అమీరాబాద్ గ్రామ కార్యదర్శి రేణుక అధ్వర్యంలో సర్పంచ్ పిజి విజయ వైజనాథ్ కనిప్, ఉప సర్పంచ్ బద్ధారం శోభారాణి,వర్డ్ మెంబర్లు ప్రమాణం చేసి పదవి బాధ్యతలు చేపట్టినారు. నూతనంగా ప్రమాణం చేసిన సర్పంచ్ పిజి విజయ వైజనాథ్ కనిప్ కు, ఉప సర్పంచ్ బద్ధారం శోభారాణి కి, వర్డ్ మెంబర్లకు పంచాయతీ కార్యదర్శి రేణుక శాలువాతో సన్మానం చేసి పలు సూచనలు చేశారు.క్రమం తప్పకుండా నెలకు నిర్వహించే సమావేశాలకు రావాలని కోరారు.రెండు నెలలకు ఒక్కసారి నిర్వహించే గ్రామసభ సమావేశాలకు రావాలని కోరారు. ప్రభుత్వం పెట్టబడిన పథకాలపై అవగాహన ఉండాలి అర్హులైన వారికి అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ షర్ణప్ప కనీప్, మాజీ సర్పంచ్ లక్ష్మీ కానిప్, గ్రామ ప్రజలు పాల్గొని పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ పిజి, విజయ వైజనాథ్ కనిప్,ఉప సర్పంచ్ టి.బద్ధారం శోభారాణి,వర్డ్ మెంబర్లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.





# మాట నిలబెట్టుకొని నీటి కష్టాలు తీర్చిన సర్పంచ్

## -నిరుపయోగంగా ఉన్నా బోరును సొంత నిధులతో మరమ్మతు చేపించిన సర్పంచ్



ప్రతినిధిలి
నాగల్ గిద్ధ మండల పరిధిలోని ముక్టపూర్ గ్రామ ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపర్ లోఉన్న ఎన్నికల హామీని గెలిచి నూతన సర్పంచ్ గా సుభాస్ చంద్రబోస్ ప్రమాణ స్వీకారం చేసిన 11రోజులకే ఎనిమిదేళ్లుగా నిరుపయోగంగా బోరు ను సొంత నిధులతో మరమ్మతు చేపించి గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తీర్చారు.ఈ కార్యక్రమం నాగల్ గిద్ధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్ రావు పటేల్, కృష్ణ ప్రసాద్, జ్ఞానేశ్వర్, మచ్చేందర్, పిరప్ప, సునీల్, శంకర్, సాయిలు, కృష్ణ, మహేష్, సంగప్ప, యేశప్ప, సల్మాన్ తదితర గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో విద్యార్థులకు యూనిఫామ్,బ్యాగు లు పంపిణి



రాయికోడ్ 27డిసెంబర్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని చెర్ల రాయిపల్లి గ్రామంలో శనివారం నాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు గ్రామ దాతల సహకారంతో యూనిఫామ్ లు, బ్యాగ్ లు,టై,బెల్టు,పెన్సిల్ లను పంపిణి చేయడం జరిగింది.%వ% కార్యక్రమంలో మండల విద్యాధికారి మానయ్య,గ్రామ సర్పంచ్ కాశి బస్వరాజ్ పాటిల్,ప్రధానోపాధ్యాయులు సురేష్,గ్రామ పాలకవర్గం,మల్లు పటేల్,మరియు రొడ్డ శ్రీనివాస్ పాటిల్,రవి కుమార్ పాటిల్,ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పని అధికారికంగా సన్మానం

కూకట్పల్లి
వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులుగా శ్రీరాముల వెంకట్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. చంద్ర మోహన్, కోశాధికారిగా ఇ. అరవింద్ మరియు కార్య వర్గ సభ్యుల అందరు గౌరవ సలహాదారులు సంజీవ్ రెడ్డి, హరినాథ్, వెంకటస్వామి సాగర్, భీమ్ రావు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగినది. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బస్తీ యొక్క సమస్యలన్నీ ప్రజా ప్రతినిధి మరియు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ యాదవ్,సోములు, రామ్ చందర్, సోమయ్య, రాజేందర్, రవి చందర్,మురళి,యాదగిరి, రమేష్ చారి, అశోక్,శంకర్ సాగర్, శ్రీకాంత్, నరేష్, బాల సిద్ధులు, సాయిరాం,నర్సింహ, చంద్ర సాగర్,సోమేశ్, భవాని శంకర్, శ్రీకాంత్, శ్యామ్ రాజ్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సన్మానం

నిజాంపేట్ మండలం)



నిజాంపేట్ మండల కేంద్రంనికి చెందిన నూతనంగా గెలుపొందిన నిజాంపేట్ 3 వార్డు మెంబర్ బండారి ఎల్లం 12వ వార్డ్ అయినా కొమ్మాట పుష్ప భర్త అయినా సుధాకర్ ను ఘనంగా శాలువాతో సన్మానించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారు . రాజకీయంగా విద్య పరంగా ఆర్థికంగా వీటన్నింటిని ఎదుర్కోవాలంటే రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క దళితుడు పోరాటం చేయవలసిందిగా ఆయన సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో వారితో కాంగ్రెస్ నాయకులు గరుగుల శ్రీనివాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# గొర్రెలు,మేకలకు నట్టల నివారణకు మందులు పంపిణి

రాయికోడ్ 27డిసెంబర్)



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని పీపాడ్ పల్లి, కర్చల్, ఔరంగానగర్ గ్రామాలలోని 1689 గొర్రెలు,మేకలకు శనివారం నట్టల నివారణకు డాక్టర్ పిజిఎస్ పాండ్యన్ ఆధ్వర్యంలో పశువైద్యాధికారులు మందులు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ పిజిఎస్ పాండ్యన్ వివిఎస్,ఎంఏ అలీం విఎల్ఓ,సుకేశ్ పాల్ ఎల్ఎస్ఏ, ఎంఏ ఘని,ఓఎస్ తదితరులు పాల్గొన్నారు.

# వి ఆర్ కె పురం సర్పంచ్ డి రమ్య గారికి వినతిపత్రం

హైదరాబాద్)



ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో మహిళ భవనం కొరకు 200 చదరపు గజాల స్థలం బిల్డింగ్ నిర్మాణం కొరకు కేటాయించాలని గ్రామ సంఘం తీర్మానం చేసుకుని సర్పంచ్ గారికి అందజేయడం జరిగింది నూతన బిల్లింగ్ స్వయం సహాయక సంఘాలకు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఒక బిల్డింగు కట్టుట కొరకు స్థలం కేటాయించాలని సంబంధిత సర్పంచ్ గారికి సంబంధిత గ్రామపంచాయతీ సెక్రటరీ గార్లకు వినతి పత్రం అందజేసిన వివోఏలు దాసరి రేఖ, బండారి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ అపాయింట్మెంట్ లెటర్ , ఐడి కార్డులుపంపిణీ,

మనూర్)



నేషనల్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం ఆదేశాల మేరకు స్టేట్ కన్వీనర్ షేక్ మహబూబ్ సూచన మేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వి భైరవన్ శర్మ, చేతుల మీదుగా, అపాయింట్మెంట్ లెటర్ ఐడి కార్డులు పంపిణీ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ జోగినోళ్ళ ఆనంద్ కు బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జగత్ ఎల్ మమత సంధ్య తాటికొండ వెంకటేశం, పాల్గొన్నారు సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మమ్మద్ అబ్బు అలీ ఖురేషికు శుభాకాంక్షలు తెలిపారు

# రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

## -ప్రముఖ సామాజిక సేవకర్త డాక్టర్ డి ఓం ప్రకాష్




ప్రతినిధి నాగల్ గిద్ద
నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీరామ మందిరం అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని యువతి యువకులు ముందుకొచ్చి విజయవంతం చేయగలరని తెలంగాణ రాష్ట్ర ఉత్తమ రక్తదాత అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక సేవకర్త డాక్టర్ డి ఓం ప్రకాష్ అయ్యప్ప స్వామి కోరారు.ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణ దానం కాబట్టి రక్తదానం చేద్దాం ప్రాణదాతలు అవుదాం అన్నారు.నారాయణఖేడ్ పట్టణంలో ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ రామ మందిరం సమయం: ఉదయం 11 గంటల నుండి రక్తదాన శిబిరం ప్రారంభం చేయడం జరుగుతుంది కావున రక్తదాతలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయగలరని కోరారు.

# బస్వాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## -: గ్రామ అభివృద్దె తమ ఏకైక లక్ష్యం

## -: మంత్రి అండ దండాలతో గ్రామాన్ని అద్దంగా మారుస్తా-: సర్పంచ్ పట్లోళ్ల భూమి రెడ్డి





పుల్కల్ (ప్రతినిధి)
ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల భూమి రెడ్డి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ స్థానానికి బరిలోకి దిగారు ఒకే పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉండడంతో ప్రచారం పోటాపోటీగా సాగింది కాకపోతే కొంతమేరకు బి. ఆర్. ఎస్ పార్టీ నాయకులు పట్లోళ్ల భూమి రెడ్డికి మద్దతు ఇచ్చారు. అంతేకాకుండా భూమిరెడ్డి ఉన్నత చదువులు చదివారు కాకపోతే తమ గ్రామం ఎప్పుడూ అభివృద్ధి చెందుతుంది అనే ఉద్దేశంతో ఆయన ఉన్నత స్థానాలను వదిలి గ్రామ అభివృద్ధి కోసం తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులతో తమను గెలిపించిన గ్రామస్తులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమపై నమ్మకంతో తమకు ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా అన్ని విధాలుగా తాను ముందుండి ప్రజల కష్టాలను ఎప్పటికప్పుడు తీర్చడమే కాకుండా గ్రామానికి కావలసిన నిధులను తమ మంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ తో కలిసి తమ గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను తెచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ఏకైక లక్ష్యం అని ఆయన అన్నారు. అంతేకాకుండా గతంలో పాలించిన పాలకులు గ్రామం అభివృద్ధి పట్ల ఏమాత్రం శ్రద్ధ చూపకపోవడం దురదృష్టకరమన్నారు. ఇక నుండి గ్రామంలో నివసిస్తున్న అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరిగే విధంగా తాను పనిచేస్తానని ఆయన అన్నారు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజల సాధక బాధకాలను వె ను వెంటనే పరిష్కరించే దిశగా తాము పని చేస్తామన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి తమ ఏకైక లక్ష్యమని ఆయన అన్నారు. అంతేకాకుండా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలో నే కాకుండా జిల్లా స్థాయిలో తమ బస్వాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెట్టడమే తమ ఏకైక లక్ష్యమని వారు అన్నారు తాము గెలిచిన వారం రోజుల్లోనే తమ సొంత ఖర్చులతో గ్రామంలో పలు రోడ్లకు మరమ్మత్తులు చేయిస్తున్నామన్నారు.తాము చేస్తున్న అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు కొందరు ఇలాంటి మనసున్న మహారాజు సర్పంచ్ కావడం తమకు ఎంతో సంతోష దాయకంగా ఉందని గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ నూతన వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు



నారాయణ ఖేడ్)
సిపిఐ పార్టీ 101వ వార్షికోత్సవం సందర్భంగా సీపీఐ పార్టీ డివిజన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ ఆనంద్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆవిరవించినప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి చట్టసభల్లో కార్మికుల కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది అన్నారు సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18 నాడు ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు చిరంజీవి సిహెచ్ అశోక్ లక్ష్మణ్ రాములు సల్మాన్ రాజు ,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే కు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్



జహీరాబాద్)
క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మాణిక్ రావు దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నామ ప్రవంతి రవికిరణ్ దంపతులు.. ఎమ్మెల్యే దంపతులచే క్రిస్మస్ కేక్ కట్ చేయించి, శాలువా మేమెంటో తో సత్కరించారు ...

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీడిసి మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్



ఝరాసంగం డిసెంబర్ 25)
ఝరాసంగం మండలం ఎల్గోయి గ్రామంలోని చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో సీడిసి మాజీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ మాజీ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్ పాల్గొన్నారు. అనంతరం సంఘ పెద్దలు, పాస్టర్? ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి భక్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రైస్తవ సోదరులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అనేది ఒక గొప్ప పండుగ దినమని, ఇది ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలను గుర్తు చేసే పర్వదినమని అన్నారు. క్రైస్తవం అనేది కేవలం ఒక మతం మాత్రమే కాదని, మానవత్వం, సేవ, ప్రేమలను బోధించే ఒక జీవన విధానాన్ని నేర్పే మార్గం అని పేర్కొన్నారు. కొన్ని పండుగలు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమవుతాయని, కానీ క్రీస్తు జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు పండుగగా జరుపుకుంటున్నాయంటే ఆయన సందేశం ఎంత విశాలమైందో అర్థమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ దయాగుణం, శాంతి, ప్రేమలను విస్తరింపజేస్తూ, తోటి వారితో కలిసి సఖ్యతతో జీవించాలని, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయాలని ఉమకాంత్ పాటిల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా ముగిసిన క్రిస్టమస్ వేడుకలు



రాయికోడ్)
సంగారెడ్డి జిల్లా, రాయికోడ్ మండలంలోని, కుస్నూర్ గ్రామంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిపించారు. యేసు క్రీస్తు జన్మది నమును పురస్కరించుకొని కులమతాలకు అతీతంగా అందరూ కలసి నిర్వహించారు. నేడు లోకరక్షకుడు జన్మించారని అందరూ కలసి గ్రామంలో ఊరేగింపుగా ఆటపాటలతో ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిదులు తాజమాజీ సర్పంచ్ సతీష్ కుమార్. ప్రస్తుతంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రిస్టమస్ పండుగ వేడుకలు కులమతాలకు అతీతంగా ఘనంగా సంతోషంగా జరుపుకోవడం చాలామంచిది అన్నారు.అందరికీ క్రిస్టమస్ పండుగ సందర్భంగా క్రిస్టమస్ శుభాకాంక్షలు, తెలిపారు..ఈ యొక్క పండగ ప్రపంచంలోనే పెద్దపండగగా భావించారు. యేసుప్రభు అంటే లోకరక్షకుడుగా, శాంతి, సమాధానం, యేసు క్రీస్తు జన్మదినము ప్రపంచ మానవాళి నిమిత్తమే జన్మించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో అందరూ ప్రయాణించాలని తెలిపారు. ముందుగా మీ తల్లిదండ్రులకు మంచిచేయాలని అదే దైవసన్నిధిలో మొదటి మోక్షమని, అదేవిధంగా మీ మీ పిల్లలకు మంచి బాటలో నేర్పించాలని, మొదటగా వాళ్ళకు దైవం, విద్య, సంస్కారం నేర్పించాల్సిన బాధ్యత మొదటగా మీ మీ తల్లిదండ్రులకు పూర్తిగా ఉంటుందని తెలిపారు. అట్టి అన్నీ సూచనలు నడవడికలు అన్నీ గ్రంధాలు చెబుతున్నాయి అని కొనియాడారు. ఈ క్రమంలో సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ సతీష్ కుమార్. నాయకులు అవిటి బస్వరాజ్, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## యేసుక్రీస్తు ప్రార్థన మందిరములో క్రిస్టమస్ వేడుకలు..

ఝరాసంగం)
ఝరాసంగం గ్రామం లో యేసుక్రీస్తు ప్రార్థన మందిరములో క్రిస్టమస్ వేడుకలు..ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రభు గ్రామ సర్పంచ్ వినోద బాలరాజు, మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్ నాయకులు నాగన్న పటేల్ , విజయ్ యువకులు ప్రవీణ్ కుమార్, సామ్యూల్, సాగర్,ఆనంద్ కుమార్,రమేష్, చింటూ మరియు సంగ పెద్దమనుషులు ,పాల్గొన్నారు...

## నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం





ఝరాసంగం)
నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన ఝరాసంగం మరియు కొల్లూరు గ్రామ సర్పంచులకు సన్మానించి గ్రామ అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలను అదేవిదంగా ప్రభుత్వ ఫలాలను అందరికీ అందించి గ్రామాలను అభివృద్ధి పదములో నడుపుతూ రాష్ట్రంలోనే ప్రత్యేకమైన గ్రామాలుగా తీర్చి దిద్దాలని కోరుకుంటూ..గినియార్ పల్లి యూత్ అధ్యక్షుడు నడిమిదొడ్డి రాజు ఆధ్వర్యంలో సన్మానించారు..ఈ కార్యక్రమంలో పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింహులు, ఆలోచన యూత్ అధ్యక్షుడు ఆనంద్ కుమార్, సామ్యూల్,ప్రవీణ్ కుమార్, బోరేగావ్ వార్డు సభ్యుడు దిలీప్ కొల్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పుర్ సంగమేష్,వార్డు సభ్యులు నాగేష్,తదితరులు పాల్గొన్నారు..

## సమాజాభివృద్ధి కోసం కృషి చేస్తున్న రిపోర్టర్లకు అండగా ఉంటా



నారాయణఖేడ్ )
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ రిపోర్టర్ ఆర్ సి ఇన్చార్జి దండు రాములు వృత్తిలో భాగంగా మూడో విడత సర్పంచ్ అభ్యర్థుల ఫలితాలను ప్రజల దృష్టికి తేవడం కోసం మనూర్ మండలం తోర్నాల్ గ్రామం నుండి నారాయణఖేడ్ కు బైక్ పై వెళ్తుండగా రిపోర్టర్ దండు రాములు ముగ్ద పూర్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో రిపోర్టర్ డి రాములు గాయపడ్డ విషయాన్ని తెలుసుకున్న తోర్నాల్ సర్పంచ్ సంగమేశ్వర్ పాటిల్, ఉప సర్పంచ్ ఆంబోజి, నర్సింలు, కాలిద్, కె నర్సింలు బృందం డి రాములును శుక్రవారం పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని భరోసనిచ్చారు

## నేరడిగుంట -మక్తగూడెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలు

జోగిపేట)
నేరడిగుంట %-% మక్తగూడెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ యాదవ్ పాల్గొని, క్రైస్తవ సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.



ప్రేమ, ఐక్యత, సౌహార్దానికి ప్రతీకగా స్వీట్లు పంపిణీ చేస్తూ, చిన్నారుల ముఖంలో ఆనందాన్ని నింపి, ప్రతి కుటుంబంలో చిరునవ్వులు పూయించారు. అన్ని మతాల పండుగలను గ్రామ పండుగలుగా భావిస్తూ, సమిష్టి సంబరాలే గ్రామ బలమని చాటేలా ఈ క్రిస్మస్ వేడుకలు ఘనంగా సాగాయి.

## బోరేగావ్ లో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



ఝరాసంగం)
ఝరాసంగం మండలం బోరేగావ్ గ్రామానికి చెందిన సుమారు 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు చేరిన వారిని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, గ్రామ సర్పంచ్ నాగేందర్ పాటిల్ మాజీ సర్పంచ్ హన్మన్న పటేల్ గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బాధితునికి న్యాయం చేయాలి.



సంగారెడ్డి)
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలం సజ్జపూర్ గ్రామంలో ఇంటి నిర్మాణం గోడలను కూల్చివేసిన బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని భీమ్‌రావ్ అంబేద్కర్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం సర్జపూర్ గ్రామాన్ని సందర్శించిన ప్రొఫెసర్ వినోద్‌కుమార్ నాలుగు రోజుల క్రితం సజ్జాపూర్ గ్రామంలో బెగారి రాములు ఇంటిని కూల్చి వేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఓటు వేయలేదన్న కక్షతో ఇలా చేయడం సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. అదే సర్వే నంబర్‌లోని మిగతా వారి ఇండ్లను కూల్చివేయకుండా రాములుకు చెందిన ఇంటిని కూల్చి వేయడం కక్షపూరితమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్‌కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల మైసయ్య ప్రధాన కార్యదర్శి పర్స శ్రీనివాస్ కోశాధికారి కే.మురళి కృష్ణ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అలిగే జీవన్ ప్రధాన కార్యదర్శి విష్ణు తదితరులు ఉన్నారు.

# గుంతల మయమైన శేఖాపూర్ రోడ్డును పరిశీలించిన తట్టు నారాయణ



జహీరాబాద్
)జహీరాబాద్ నుండి వయా శేఖాపూర్ కర్ణాటక బార్డర్ బోనస్ పూర్ వరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో నిధులను మంజూరు చేయించారు ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పనులను చేయించడం లేదు నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తూ తమ ప్రయాణ గమ్యాన్ని చేరుకుంటు జహీరాబాద్ మండలంలోని హోతి కె గ్రామం మీదుగా ప్రయాణిస్తూ శేకపూర్ గ్రామం మీదుగా మల్చేల్మా, పర్శపల్లి, బడం పెట్, మనియార్ పల్లి, ఆనేగుంట, మల్చేల్మా, కుంచారం, తాండూర్ కు వెళ్లే వాహనదారులు నిత్యం గుంతలమాయమైన రోడ్డుపై ప్రయాణిస్తూ తరచు ప్రమాదాల బారిన పడటమే కాకుండా కొందరి ప్రాణాలను సైతం కోల్పోయారు అతికష్టమైన ప్రయాణాన్ని సాగిస్తూ తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయనిస్తున్నారు. గురువారం నాడు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, శేకపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చెష్మోద్దీన్ ,రేషన్ డీలర్స్ అసోసియేషన్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు గడ్డమీది విజేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ చిన్నా రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై పడ్డ గుంతలను పరిశీలించి పక్షం రోజుల్లో రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టకపోతే సమీప గ్రామాల ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని, అక్కడ కూడా స్పందన రాకపోతే శేకపూర్, మల్చేల్మా, అనేగుంట, పర్శపల్లి, గోటిగార్ పల్లి బడం పెట్ గ్రామ ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సైఫోద్దీన్ మొహమ్మద్ జాహిద్, మొహమ్మద్ పాష, సదర్ మైబ్ పాశ ,ఇసాక్ షాబొద్దీన్ ,పాష భాయ్ మాచి రెడ్డి పల్లి ,మాజీ ఎంపీటీసీ నారాయణ్ గౌడ్ ,ఖుర్షిద్ మాజి సర్పంచ్ జగదీష్, అశోక్ తదితరులు పాల్గొన్నా

## వెంకటపూర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కోహిర్)
వెంకటాపూర్ కల్వరి ఏ జీ చర్చి తరపున ప్రతి ఇంటికి ఆనందం ప్రతి హృదయానికి ఆశీర్వాదం సంఘం తరపున క్రిస్మస్ సెలబ్రేషన్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దైవ సేవకులు ఏసుక్రీస్తు జననం మనకు శాంతి ప్రేమ క్షమా రక్షణ వరం ఈ పవిత్ర క్రిస్మస్ సందర్భంగా మీ కుటుంబాలకు దేవుని కృప ఆరోగ్యం ఆనందం విజయాలు నింపాలని ప్రార్థిస్తున్నాము అన్నారు. ఆకాశమునందు దేవుని మహిమ భూమియందు శాంతి!” యేసు ప్రేమ మీతో నిత్యం ఉండును గాక పాపాల బంధనాల నుండి విమోచన ఆశ నింపే ప్రభువు జన్మదిన శు భాకాంక్షలు వెంకటాపూర్ కల్వరి ఏ జీ చర్చ్ నుండి మీకు మరియు మీకు కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు అని కల్వరి పాస్టర్ జాన్సన్ ఆయన బృందం ప్రజలను ఉద్దేశించి ఏసుక్రీస్తు జననం గురించి చెప్పారు.

## పెన్ గన్ ఎడిటర్‌ను అభినందనలు తెలిపిన దైవ సేవకులు



న్యాల్కల్ )
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం పులిలోంక పార్థన మందిరం పాస్టర్ ప్రశాంత్ బెంజిమెన్, పెన్ గన్ ఎడిటర్ రాయకోటి నర్సింలను పెన్ గన్ తో కూడిన బహుమతి తో సన్మానించి అభినందనలు తెలిపారు. పెన్ గన్ పత్రిక ఎడిటర్ గా ప్రజల సమస్యలను వెలికితీయడంలో ఆయన ప్రముఖ పాత్ర వహిస్తున్నాడని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న నరసింహులు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుమన్, సురేష్ తదితరులు ఉన్నారు..